# ఊరూరా రంగుల పండుగ

- అంబరాన్నంటిన హోలీ సంబురాలు
- రంగుల్లో మునిగితేలిన యువత
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నాపెద్దా

జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాలు, గ్రామాల్లో సోమవారం హోలీ పండుగను నిర్వహించారు. ఆదివారం రాత్రి కామదహన కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. ఊరూరా రంగుల పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా, ఆడామగ తేడాలేకుండా అందరూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. కాగా కొన్ని గ్రామాల్లో ఒకరోజు ముందుగానే ఆదివారం హోలీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. బాన్సువాడ, తాడ్కోల్‌లో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు తినిపించారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 25



గోర్గల్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు



రామారెడ్డిలో ..



డోంగ్లీ మండలం మాధన్‌హిప్పర్గాలో..



కామారెడ్డిలో రంగులు పూసుకుంటున్న చిన్నారులు..



గిర్నితండాలో..



మద్నూర్‌లో హోలీ వేడుకల్లో చిన్నారులు..



నస్రుల్లాబాద్‌లో కామదహనం చేస్తున్న యువభారత్ యూత్ సభ్యులు



మద్నూర్‌లో నిర్వహిస్తున్న కామదహనం



పెద్దకొడప్‌గల్‌లో..



గజ్యానాయక్‌తండాలో ..



చిన్నకొడప్‌గల్‌లో..



గాంధారిలో..



బిచ్కుందలో ప్రజల సంప్రదాయ నృత్యం



రాజంపేటలో..



కామారెడ్డిలో హోలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు



యాడారంలో హోలీ సంబురాలు చేసుకుంటున్న యువకులు



బాన్సువాడలో కోలలు ఆడుతున్న యువకులు



నెమ్లి గ్రామంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న ఎస్సై లావణ్య, పోలీసు సిబ్బంది, యువకులు

## బీఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి

బాన్సువాడ రూరల్, మార్చి 25 : పట్టణ శివారులోని కొల్లూరు రోడ్డులో ఉన్న ఎస్ఎంబీ కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. పార్టీకి చెందిన అన్ని విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## డివైడర్‌ను ఢీకొని లోయలో పడ్డ కారు

- చెలరేగిన మంటలు
- ముగ్గురికి తీవ్ర గాయాలు

నిజాంసాగర్, మార్చి 25: మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి ముగ్గురు వ్యక్తులు తమ వ్యాపార పనుల నిమిత్తం మహారాష్ట్రకు బయల్దేరారు. ఈక్రమంలో వీరి కారు నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద అతివేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొన్నది. దీంతో ఎగిరి రోడ్డు కింద ఉన్న గుంతలో పడింది. అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలతో బయటికి వచ్చారు. ఇంతలోనే కారులో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు మంటలను ఆర్పివేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా జోగిపేట దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



ప్రమాదంలో కాలిపోయిన కారు


**PUBLIC NOTICE**

All the general public is hereby informed that My client's namely Mrs. Shafiq Unnisa W/o. Syed Khaja Imamuddin Quadri Al Jeelani, mother namely Ayesha Bee was the owner and possessor of Agriculture Land around admeasuring Ac.9.00 Guntas in Sy.No. 75 and its parts, situated in Sardarpur Village, Yellareddy Mandal, Kamareddy District, erstwhile Nizamabad District and a house property admeasuring around 500 square yards consisting of building constructed on 120 square yards along with appurtenant land on 380 square yards, situated at New Abadi, Yellareddy. (MATRUKA PROPERTY).

My client's mother namely Ayesha Bee expired in August, 2004, leaving behind her 6 children i.e., 3 daughters and 3 sons, viz., (1) my client, (2) Khair Unnisa, (3) Shams Unnisa, (4) Mohammed Abdul Rahim, (5) Mohd. Ashfaq Ahmed and (6) Mohd. Abdul Rasheed. It is brought to my notice that one of my client's brother namely Mohd. Fazil expired in the year 2003 during the lifetime of her mother. Therefore, legal heirs of Mohd. Fazil would not get any share in Matruka Property.

Thereafter, Mohd. Ashfaq Ahmed expired in the year 2005, Mohammed Abdul Rahim expired in the year 2018, Shams Unnisa and Khairunnisa expired in the year 2020 and 2023 respectively. So my client and her brother namely Mohd. Abdul Rasheed are living legal heirs of my client's mother and Mohd. Abdul Rasheed was looking after the Matruka Property from the year 2023. To shock and surprise to my client, she came to know that Mohd. Abdul Rasheed along with Noor Jahan (Wife of Late Mohd. Ashfaq Ahmed) and Tasneem Sulthana (Wife of Late. Mohd. Fazil) executed five sale deeds bearing document nos. 167, 168, 169, 170 and 171 of 2024, dated: 12-02-2024, in favour of Sri Venkateswara Developers, represented by Syed Mujaz Uddin, Siddi Sridhar and Ramesh Goud. The sale deeds were executed without giving the share of my client in Matruka Property that too by creating some pattadar pass by hand-in-glove with the revenue authorities.

My client had already got issued a legal notice dated: **04-03-2024** to all of them and taking steps to file suit for cancellation of aforesaid sale deeds besides filing criminal cases for playing fraud on the authorities.

My client came to know that Sri Venkateswara Developers is taking steps to convert the agricultural land and making layout in the Matruka Property. General Public is hereby informed not to enter into any type of transaction with Sri Venkateswara Developers, who claimed the **Matruka Property i.e., Agriculture Land around admeasuring Ac.9.00 Guntas in Sy.No. 75 and its parts, in Sardarpur Village, Yellareddy Mandal, Kamareddy District,** through Sale Deeds bearing document nos. 167, 168, 169, 170 and 171 of 2024, dated:12-02-2024. If they enter into any type of transaction, then they are taking risk on their own costs and consequences.

**Sd/- MOHD. ISLAMUDDIN ANSARI, ADVOCATE**
HIGH COURT
"Ghousla Cottage", H.No.2-3-42/C/58/1, Quadri Bagh, Amberpet, Hyderabad -13 Cell: 98488 85284,


## అలంకారప్రాయంగా రైతు వేదిక

**అందుబాటులోకి తేవాలని రైతుల విన్నపం**



పిట్లంలోని రైతువేదిక

పిట్లం, మార్చి 25: వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు, సూచనలు అందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. పిట్లం మండలంలో ఉన్న నాలుగు క్లస్టర్లకు గాను ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతు వేదికను ఏర్పాటుచేశారు. రైతువేదికల్లో ఏఈవోలు అందుబాటులో ఉంటూ రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి పంటలకు సంబంధించిన సూచనలు అందించాలని ప్రభుత్వం సూచించింది. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉపయోగపడిన రైతువేదికలు ప్రస్తుతం అలంకారప్రాయంగా మారాయి. పిట్లంలోని చెరువుకట్టపై నిర్మించిన రైతు వేదికలో సమావేశాలు నిర్వహించకపోవడంతో అది నిరుపయోగంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలస్థాయి అధికారులు స్పందించి రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించి రైతులకు పంటల సాగుపై సలహాలు, సూచనలు అందించే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.



కామారెడ్డిలోని శారదాదేవి ఆలయంలో నిర్వహించిన సామూహిక నవదుర్గా వ్రతంలో పాల్గొన్న భక్తులు

## ఘనంగా నవదుర్గా వ్రతం

కామారెడ్డి, మార్చి 25 : జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని శారదాదేవి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా సామూహిక నవదుర్గా మహావ్రతం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

***బీబీపేట్‌లో సామూహిక సత్యనారాయణ వ్రతం..***

బీబీపేట్, మార్చి 25 : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉదయం 10 గంటలకు తిరుపతి దేవస్థానం తరపున సామూహిక సత్యనారాయణ వ్రతం సోమవారం నిర్వహించినట్లు వాసవి క్లబ్ ప్రతినిధి బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు. భక్తులు సత్యనారాయణ వత్రంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రద్దీ ఫుల్.. వసతులు నిల్

**సమస్యల వలయంలో పెద్దకొడప్‌గల్ బస్టాండ్**

పెద్దకొడప్‌గల్, మార్చి 25: మండల కేంద్రంలోని బస్టాండ్‌కు ప్రయాణికుల రద్దీ తీవ్రంగా ఉన్నా.. వసతులు లేక ఇబ్బందులు తప్పడం లేదు. పెద్దకొడప్‌గల్ బస్టాండ్‌కు నిత్యం అన్ని గ్రామాల ప్రజలు వస్తుంటారు. విద్యార్థులు కూడా ఎక్కువగా ఇక్కడి నుంచి ప్రయాణిస్తుంటారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించడంతో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళల తిప్పలు వర్ణణాతీతం. మూత్రశాలలను ఏర్పాటు చేయాలని గతంలో పనులు ప్రారంభించినప్పటికీ.. అవి పునాది దశలోనే ఆగిపోయాయి. బస్టాండ్‌లో తాగునీటి వసతి కూడా లేదు.



పెద్దకొడప్‌గల్‌లోని బస్టాండ్

ఈ బస్టాండ్ మీదుగా హైదరాబాద్, నాందేడ్‌కు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కనీస వసతులు లేక తిప్పలు తప్పడం లేదు. దాహం వేస్తే డబ్బులు వెచ్చించి నీళ్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.